# కలదుమే నీపాల కామేశ్వరమ్మ

శ్రీ [illegible]

[illegible]

"గుర్తించడానికి వీల్లేనంతగా మారిపోయావు" అన్నది మా వదిన చిరునవ్వుతో.

"అంటే? బలిశానా? కృశించిపోయానా?" అని ప్రశ్నించాను.

"లావైవుంటే చింతలేదు, ఉన్నట్టుండి కృశించిపోవడానికి ప్రారంభించినట్టున్నావు" అన్నది వదిన.

"వదినా! నేను నీకు మరదిని, వదినలు మరదుల్ని పరిహసించడమనేది మన తెలుగుదేశంలో చాలా సహజమైనవిషయం. నువ్వు నాతో పరాచికాలాడాలంటే వద్దనను. ఐతే నిర్హేతుకంగా నామీద ఈ అపనింద మోపడముంది చూడూ, ఇదిమాత్రం అక్రమం, అన్యాయం" అన్నాను నేను.

"ఏమోమరి. నువ్వు మునుపటిలా లేవు" అన్నది వదిన.

"మునుపటిలా లేక ఏమైపోయానంటావు? నేను తెగబలిసి ఈ యింటి కడప పట్టనంత వాణ్ణైతేగానీ నీకు తృప్తికలిగేట్టు లేదు. ఐనా వదినా! మా నాన్నగారెంత సంపాదిస్తున్నారో నీకు తెలుసు. కానీ వారి స్వల్పసంపాదనపై ఆధారపడి మేము ఏడెనిమిది మంది ఎలా బ్రతుకుతున్నామో నీకు తెలియదు. ఒకవేళ మాలో ఎవరైనా పలచబారితే అందుకు కారణంవుంది. కానీ మా అన్నయ్య సంపాదనంతా నువ్వొక్కతెవే తిని, జీర్ణించుకుంటూ వున్నప్పటికీ ఎందుకిలా చిక్కి సగమైపోయావో నా కాశ్చర్యంగావుంది" అన్నాను నేను ఉబికివస్తున్న నవ్వును అపుకొంటూ.

నిజానికిమావదిన తీసిపోనూలేదు, పాడూ లేదు. పుట్టుకతోనే స్థూలశరీర ఐన ఆమె ఇప్పుడు మరింతలావుగా తయారైంది. తిన బ్రతుకు ఈలావుండగా ఆమెఇతరుల సంగతి మనకెందుకని ఊరుకోవచ్చుగదా! అలా ఊరుకోకపోవడమే మా వదిన స్వభావంలో గల విలక్షణం.

"బస్సుదిగివచ్చిన వాడితో మాటలు పెట్టుకున్నావేమిటే? నువ్వు ముందు స్నానంచేసి రా నాయనా! ముఖం వాడిపోయింది. ఎక్కడ భోంచేశావో, ఏమో" అధికారమూ, అనునయమూ కలిసిన ధోరణిలో ఈ మాటలు వినిపించేసరికి నేను వెనుతిరిగిచూశాను. ఆమె నాకు అపరిచిత. వయస్సు అరవైకి పైన వుండవచ్చు. తలపండిపోయింది. కట్టుకొన్న చీరకూడా తెల్లనిది. ముఖంలో ముడుతలు లేవు. ఒక ముసలావిడనుగురించి ఇంతకన్నా ఎక్కువ చెప్పడం అనవసరమనుకుంటాను. ఐనా ఇంకొక్కమాట చెప్పకతీరదు. ఆకర్ణాంత విశాలాలైన ఆమె నేత్రాల్లో నాకేకాదు, ఎవరికైనాసరే ఏదో ఒక రాజ్ఞీత్వం గోచరిస్తుంది.

ఆమె ఎవరో అడిగి తెలుసుకుందామని అనుకొంటూవుండగా, అన్నయ్య ఆఫీసు నుంచి వచ్చాడు. వదిన వడ్డించగా మేము ఇద్దరం భోంచేస్తున్నాం.

"ఈరోజు నువ్వు వస్తావని తెలియదు. లేకుంటే పాయసం చేసివుందును" అన్నది వదిన మా భోజనాలమధ్య. "నీపాయసం అలావుండనీ వదినా! ఈలాటి వంకాయల కూర నాజన్మలో తిని ఎరుగను. నలుడు, భీముడుకూడా నీదగ్గర పాకశాస్త్ర పాఠాలు నేర్చుకోవలసిందే" అని మా అన్నయ్యముఖం చూచాను.

"ఒరి పిచ్చివాడా! మీ వదినచేతిలో అంత విద్యఉంటే నాకిక లేనిదేముంది? ఇది మా అత్తయ్యచేతి వంట" అన్నాడు అన్నయ్య.

"అత్తయ్యా? నాకు తెలియకుండా ఎక్కడ సంపాదించావన్నా కొత్త అత్తయ్యని" అన్నాను.

"ఈమధ్యనే ఒకచోట దొరికిందిలే" అని మా అన్నయ్య ఆ సంభాషణ అంతటితో ఆపేశాడు.

దొరకడానికి అత్తయ్యేమైనా జడపదార్థమా అని నాకు ఆశ్చర్యంకల్గింది. కడుక్కొన్న చెయ్యి ఆరకముందే అన్నయ్య ఆఫీసుకు వెళ్ళిపోయాడు. రాకరాక వచ్చిన తమ్ముణ్ణి పరామర్శించడానికైనా అవకాశమివ్వని అతని ఉద్యోగం మీద నాకు కోపం వచ్చింది. ఆ కోపాన్ని ఎట్లా, ఎవరిపైన వినియోగించాలో తెలియక తీరిగ్గా కూచొని వున్న వదినతో ఉద్యోగుల్లో స్వాతంత్ర్యేచ్ఛ క్షీణించి, బానిసతత్త్వం వృద్ధైపోతోందని, సక్రమంగా ఉద్యోగం చేయాలంటే మాత్రం, మిగతా స్వంత కార్యాల్ని నిర్లక్ష్యం చేయడం ఆత్మద్రోహమనీ చిన్న లెక్చరు దంచాను. మా వదినకు నామాటలు అర్థమైనట్టులేదు. ఆమె మా అన్నయ్యకు ఇటీవలనే దొరికిన ప్రమోషనుగురించీ ఏడాదిక్రితం రెండు వందలతోనే సాగిపోతూండిన తమ సంసారానికి ఇప్పుడు మూడువందలైనా చాలకపోవడంగురించీ మాట్లాడి, మాట్లాడి అలసిపోయింది. మళ్లీసేద తేరుకొన్న తరువాత తన అనారోగ్యంగురించి మాట్లాడ్డం ప్రారంభించింది. ఆమెకు ఆరోగ్యం తిన్నగా లేదని ఎవరూ అనుకోలేరు. ఎండమావిలో నీరుందని భ్రమించినట్టే మావదిన తనకేదో వ్యాధి దాపురించిందని నిర్ణయించుకున్నదేమోనని నా ఊహ. నా ఊహ నామెతో చెబుదామనుకొన్నాను కానీ ఆమె అనారోగ్యాన్ని గురించిన సంభాషణకు విసుగెత్తి "సంపాదన జాస్తీ అవుతున్నా ఖర్చులకు చాలనట్టే, నువ్వేమో లావెక్కుతున్నా, ఆరోగ్యం మాత్రం చెడిపోతున్నది" అన్నాను. ఈ మాటే మా అన్నయ్య గనుక అనివుంటే వదిన ధూంధాములు చేసివుండేది. నామీదవున్న వాత్సల్యంచేత ఆమె నాహాస్యంలో తప్పు పట్టదు.

ఇప్పుడైతే మా కుటుంబం చీలిపోయిందిగానీ, అన్నయ్యకూడా మావూర్లోనే వున్నప్పుడు చూడాలి తమాషా. అది అన్నయ్యకు పెండ్లైనకొత్త. నేను మూడవఫారం చదివేవాణ్ణి. ఎందుకో తెలియదుగానీ, అప్పుడు ప్రతిరోజూ మా అన్న వదినపై కోప్పడేవాడు. వదిన ఆయనపై అలుకపూనేది. వీళ్లిద్దరూ మామూలుగావుండకపోతే నాకేదో కొంతగా వుండేది. ఎలాగైనా వీళ్ళని నవ్వించాలని నేను పట్టుబట్టేవాణ్ణి; నవ్వించేవాణ్ణికూడా. అందువల్ల రాజుకూరాణికీ విదూషకుని పైన వుండగల ఆత్మీయత, అన్నకు తమ్మునిపైనా, వదినకు మరదిపైనా వుండగల వాత్సల్యం, ఈరెండూ వున్నవి మా వదినా, అన్నయ్యలకు నాపైన.

సాయంత్రం ఐదుగంటలకు వదిన "నీతో మాట్లాడుతూ కూచొంటే నాకు జరుగుతుందా? ఇంక వంటచేయాలి" అంటూ లేచింది.

"ఎందుకు జరగదు? గెజెటెడ్ ఆఫీసర్ హోదాలోవున్న ఉద్యోగిభార్యవు, నువ్వు వంటచేయడమేం గ్రహచారం? ఐనా మీ వంటలక్క వుందిగా" అన్నాను నేను.

"వంటలక్కా? మా కెక్కడిది?" అ



వదిన నివ్వెరపోయింది. "ఆ ముసలావిడ వంటలక్క కాదా?" అని ప్రశ్నించాను. ఎందుకో వదిన ముఖం క్షణంలో వన్నె తిరిగింది. ఆమె "నువ్వెప్పుడూ ఇలాగే తొందరపడి తెగవాగుతావు. ఎప్పుడో నా చిన్నతనంలో చనిపోయిన నా తల్లే ఈ రూపంగా మళ్ళీ బ్రతికివచ్చిందని నేననుకొంటున్నాను. ఆమె నాకు ఇలువేల్పు" అన్నది.

"ఇంతకూ ఆమె ఎవరో తెలిపేవున్యాం కట్టుకో వదినా!" అని ప్రాధేయపడ్డాను.

ఆమె పేరు కామేశ్వరమ్మట. అన్నయ్య నెల్లూరిలో వుద్యోగం చేస్తున్నప్పుడు వదినకు ఆమెతో పరిచయం కల్గింది. వీళ్లు బాడుగకువున్న ప్రక్క ఇంట్లోనే కామేశ్వరమ్మ నివాసం. ఒకసారి వదినకు టైఫాయిడ్ రాగా కామేశ్వరమ్మ తోడునీడై కాపాడింది. ఆమె తోడ్పాటు వినా వదిన బ్రతికివుండేదట. కాలక్రమేణా ఆమె తమతోబాటు వుండకపోతే బ్రతుకు సాక్షిగా గడవదనుకొనే స్థితికి వచ్చే

శారు వదినా అన్నయ్యలు. నెల్లూరు నుంచి అన్నయ్య ఈ ఊరికి బదిలీకాగానే, కామేశ్వరమ్మ ఇక్కడికి తరలివచ్చేసింది.

"పానీలేవదినా! అన్నయ్య ఇంతసంపాదించిచేస్తున్న ఒకే ఒక సత్కార్యం ఏమంటే, ఒక అనాథను పోషించడం. ఆ పుణ్యం నీకుకూడా దక్కుతుందిలే" అన్నాను.

"అదిగో మళ్లీ తొందరపడుతున్నావు. ఆమె అనాథ అని ఎవరుచెప్పారు నీకు? ఆమెకు రామలక్ష్మణులవంటి కుమారులున్నారు. అపరంజిబొమ్మలాంటి కోడలు వుంది. ఆ ఇద్దరూ బొంబాయిలోవున్నారు. కుమారుడు ఏదో కాలేజీలో ప్రొఫెసరట" అంటూ వదినవెళ్ళిపోబోయింది.

"కామేశ్వరమ్మ కథ కడుంగడు ఆశ్చర్యకరంగా వుంది వదినా! అది మధ్యలో ఆపేసి వెళ్తే నాక్షేమీ తోచదు" అని అడ్డుతగిలాను నేను.

"కామేశ్వరమ్మకు అయినన్నరకంతో కాఫీ త్రాగకపోతే తలనొప్పివస్తుంది. మిగతాకథ నువ్వేఊహించుకో" అని వదిన వెళ్లిపోయింది.

ఒకటిరెండుకథల్ని స్వయంగా కల్పించి కూడా వ్రాసివున్న నేను, పూర్తికాని ఈకథను ఒకవిధంగా పూర్తిచేసుకోగలిగాను. ఐతే ఈలాటి సర్వసామాన్యాలైన సశేషపుకథల్ని పూర్తిచేసేందుకు రచయితే ఎందుకు? లౌకికజ్ఞానంగల మరెవరయినాసరే, ఈ పని సులభంగా చేసుకోగలరు. నేనూహించుకొన్నట్టు తరువాతి కథ సంక్షిప్తంగా యిది: కామేశ్వరమ్మ కొడుకు ఒక "రోగ్" ఐవుంటాడు. అతడు భార్యచేతి కీలుబొమ్మై తల్లిని నిరాదరణ చేసివుంటాడు. అందువల్లనే అతని పేరైనా తలపెట్టకుండా కామేశ్వరమ్మ పరుల పంచలో నివసిస్తోంది.

మార్చిలో ఎస్. ఎస్. యల్. సి. పరీక్షలు వ్రాసి ఏప్రిల్ అంతంలో కాబోలు అన్నయ్య దగ్గరికి వెళ్ళాను. ఆయన ఏదైనా ఉద్యోగం యిప్పించేవరకూ ఆ ఇల్లు వదలిపెట్టకూడదని నాదృఢ సంకల్పం. రెండుమూడువారాలు గడిచాయి. ఒక రోజు సాయంత్రం సినిమాకు పోవాలని వదినను డబ్బు అడిగాను. డబ్బు నాదగ్గర లేక కాదు, అలా అడగడమంటే నాకు సరదా! మరి వదినకు డబ్బు ఇవ్వకుండా లేదు లేదనడం, సినిమాకు పోరాదని హితోపదేశం చేయడమంటే సరదా! ఈవిషయంపైన మేము వాదులాడుకొంటూవున్నాం. కామేశ్వరమ్మ లోపలినుంచి వచ్చి ఒక ఐదురూపాయల నోటు నా చేతికిస్తూ "వెళ్లిరా నాయనా సినిమాకు" అన్నది.

నేను దిగ్భ్రాంతితో "అక్కర్లేదండీ నేను ఊరికే వదినను అడుగుతున్నాను నా దగ్గర డబ్బులేక కాదు" అన్నాను.

"నీదగ్గర డబ్బు వుందో లేదో నాకు తెలియదు. ఈరోజు సినిమాకు నిన్ను నేను పంపిస్తాను. ఇకమీదనైనా నువ్వు సినిమాలకు వెళ్ళినప్పుడైనా నన్ను జ్ఞప్తికి తెచ్చుకుంటే నాకదేచాలు" అన్నది కామేశ్వరమ్మ. ఆమె ఇస్తున్న డబ్బును నిరాకరించడానికి నా స్వాభిమానం, మనస్సు, బుద్ధి ఏవీ ఒప్పుకోలేదు. అందుకుతోడు వదినకూడా "తీసుకో, తీసుకో" అని బలవంతపెట్టింది. సినిమాకు పోవాలంటే ఐదురూపాయల నోటు విసిరిపారేసే కామేశ్వరమ్మను తల్లిగా సంపాదించుకొన్నందుకు మావదినను నేను మనసులోనే అభినందించుకొన్నాను.

ఆ మరునాడు తెల్లవారి వదినకనబడగానే "ఐతే మీ అమ్మగారి దగ్గర ఎంత డబ్బువుంది వదినా?" అని అడిగాను.

"బాంకిలోవున్న పదివేలరూపాయలు గాక, కుమారుడు బొంబాయి నుంచి నెలనెలా ఏభైరూపాయలు పంపిస్తాడు" అన్నది వదిన.

పాల్యకొని క్రాస్‌వర్డ్ పజిల్లా తయా

## ★ 'కొత్తగొడుగు' ★



# కలదులే నీపాల కామేశ్వరమ్మ

రైంది మళ్లీ కామేశ్వరమ్మ కథ! తరువాత తీరిగ్గా సాల్వుచేసుకొనే ఉద్దేశంతో "అమ్మదొంగా! ఆ డబ్బంతా నువ్వే కొట్టేయాలనుకుంటున్నావా?" అన్నాను వదినతో. వదినేదో బదులు చెప్పబోయింది కానీ, ఇంతలో ప్రక్కగదిలోనుంచి కామేశ్వరమ్మ బయటికి వచ్చింది నవ్వుతూ. ఆమె ఆ గదిలో వుందని నాకేం తెలుసు? దొరికిన దొంగ వలే తలవంచుకొన్నాను. కామేశ్వరమ్మ నాదగ్గరకువచ్చి "వదిన కెందుకయ్యా డబ్బు? మీ అన్నయ్య సంపాదనే ఆమెకు చాలు. మరి నువ్వింకా పెండ్లికాని వాడివి, ఉద్యోగంలేనివాడివి, నా డబ్బంతా నీకిచ్చేస్తాను, తీసుకో" అన్నది.

నేను డంగైపోయాను!

కామేశ్వరి అన్న పేరులోనే ఏదో మాధుర్యముంది. లేకుంటే "సుకృతాత్ములు, రసనిద్ధులు, సుకవీంద్రులు" చెళ్లపిళ్లవారు ఆమెనెందుకు ఇష్టదేవతనుచేసుకొంటారు? ఐతే మానవాంగనలు ఆ పేరుంచుకొన్నంతమాత్రాన అంతటి వారౌతారా? కాగలరేమోననిపించింది, మా కామేశ్వరమ్మను, చూచిన తరువాత! కామేశ్వరీదేవి కున్నంత మహత్యం లేకపోవచ్చు. కానీ ఆదేవి అంశలో విసహ్రాంశమో ఈ కామేశ్వరమ్మలో నెలకొనివుంటుంది. లేకుంటే ప్రేమ, కరుణ మొదలైన దైవిక గుణాలే ఆకృతి గొన్నట్టుగా ఆమె మాకెందుకు గోచరిస్తుంది?

కామేశ్వరమ్మ ప్రభావం నాపై ప్రసరిస్తున్న ఈ సమయంలో ఉన్నట్టుండి ఒకనాడామెకు జ్వరంవచ్చేసింది. విలయం సంభవించినా ఆఫీసు ఎగగొట్టలేని మా అన్నయ్య మూడురోజులు సెలవు పెట్టేశాడు. ఆరాత్రే బొంబాయికి వైర్ వెళ్లింది. వైర్ వెళ్లిననాల్గురోజులకు కామేశ్వరమ్మ కొడుకూ, కోడలు వచ్చిచేరారు.

కామేశ్వరమ్మకొడుకు స్ఫురద్రూపి. అతనివేషంలో పూర్తిగా తెనుగు తనం ప్రతిఫలిస్తుంది. చూడ్డానికి చాలామంచివాడుగా కనబడతాడు. ఐతేనేం? కన్నతల్లిని దగ్గరుంచుకోలేని కఠినుడు!

కామేశ్వరమ్మ కోడలు మా వదిన అన్నట్లు అపరంజి బొమ్మాకాదు, నే ననుకొన్నట్లు అందాల బరిణా కాదు. సామాన్యమనుజభామిని! ఐతే ఆమె హావభావ ప్రకటనలు, నడకలో ఒయ్యారాలు, చూపుల్లో విభ్రమాలు, మాటల్లో తీయందనాలు ఎంతటివాణ్ణయినా ముగ్ధుణ్ణిచేస్తాయి. ముగ్ధుడైమైమరచిపోబట్టే ఆమె భర్త తల్లిని పరుల పంచలో విడిచిపెట్టి లోకంలో తల ఎత్తుకొని తిరుగుతున్నాడు!

కొడుకునూ, కోడల్నీ చూడగానే కామేశ్వరమ్మముఖం వికసించింది. ఆమరునాటికి జ్వరం ఏమయ్యిందోకానీ ఆమె అటూ,ఇటూ తిరుగసాగింది. విచారించగా, కొడుకునూ,కోడల్ని చూడాలనుకొన్నప్పుడల్లా ఆమెకు ఏదో ఒక జబ్బు వస్తుందనీ, చూడగానే నయమై పోతుందనీ తెలిసింది. ఇది నిజంగా విచిత్రమైన విషయం. ఆ మాటకు వస్తే కామేశ్వరమ్మే విచిత్రమైన వ్యక్తి!

నాకు అనేకమందిని గురించి మొట్టమొదట దురభిప్రాయపడడం, తరువాత అలా అనుకొన్నందుకు పశ్చాత్తాపపడడం మామూలైపోయింది. కామేశ్వరమ్మగారి కోడలి విషయంలో కూడా సరిగ్గాఇలాంటి పొరబాటే జరిగింది. ఆమె నేననుకొన్నట్టుగా - వగలాడికాదు. సాధ్వి. ఆమె హావభావప్రకటనల్లో ఏదైనా విలక్షణముంటే, అది ఆమె ఏడెనిమిదేండ్లుగా బొంబాయి నగరంలో గుజరాతీ, మహారాష్ట్రస్త్రీల సాహచర్యంలో వుండినందువలన కలిగినఫలితం. నడకలో ఒయ్యారముండడంచేత ఆమెను జాణ అనుకోవడం నా పొరబాటు. అసలు స్త్రీలనడకలో ఒక ప్రత్యేకతవుండి తీరాలి. అది లేకుండా స్త్రీలుసైతం పురుషునివలే నడిస్తే శృంగారం సగం చచ్చి ఊరుకొంటుంది.

మహాపతివ్రతలుకూడా వాంసగమనలో, మత్తేభయానలో ఐవున్నారు కాబట్టి, నడకలో ఒయ్యారమున్నందుకు కామేశ్వరమ్మ కోడల్ని మరోకవిధంగా భావించడం నాబుద్ధిజాడ్య జనితో న్మాదం! మరి చూపుల్లో విభ్రమాలుగానీ, మాటల్లో తీయందనాలుగానీ కృత్రిమంగా కలుగజేసుకొనబడేవి కావు, భగవంతుడిచ్చేవి. ఈలా ఆలోచించుచూడగా కామేశ్వరమ్మ కోడలిపైనకూడా నాకేదో గౌరవ భావం కల్గడం ప్రారంభించింది.

వారంరోజుల తరువాత కామేశ్వరమ్మ కొడుకూ, కోడలూ వెళ్లిపోయారు. వెళ్ళే సమయంలో కామేశ్వరమ్మ కోడలు వెక్కి వెక్కి ఏడ్చింది, ఆమె తమతో రానం



# ఈ ఉపఖండమందంతట ప్రతి నలుగురిలో ఒకరు మలేరియా జ్వరపీడితుడైయుండును

ఒకక్షణ మాలోచించిన, పంఖ్యరూపముగా ప్రతి సంవత్సరము పది కోట్లమంది మలేరియాతో బాధపడుచున్నారని తెలగలదు.

పొరబడకండని హెచ్చరిక—మలేరియా విస్తృత్తవజేయుఘోరమైన జాడ్యము. ఆరోగ్యమును, బలమును ధ్వంసము చేయును. వైజ్ఞాని కోద్రేకముల మందపరచును.

'పాలుడ్రిన్' లోగల మలేరియా నిరోధించు సుగుణములను నేడే పొందమని మేమింత నొక్కి చెప్పడ మందులకే. 'పాలుడ్రిన్' యొక్క నిరపాయకరత, సులభసేవన వాడుటకెంతో అర్హమైనది. నిన్ను నీవు మలేరియా బారినుండి కాపాడుకొనుటకు వారమున కొక మాత్ర ఒక అణా ఖర్చుతో సేవించిన చాలును. సేవించు విధానము దిగువున తెలుపబడియున్నది.

మలేరియా రోగకారణమైన దోమ ఒక కాటుతో మలేరియా క్రిములను నీ రక్తములో ప్రవేశపెట్టును. యెప్పుడును యేటవాలుగా మూగు ఆ దోమను నీవు సులభముగా గుర్తింపగలవు. వీటి అభివృద్ధి కాధారమైన నీటి నిలువలు ఇండ్ల పరిసరాలలో వుంచకుండిన మలేరియా బారి నుండి తప్పుకోగలరు. నిదురించు నపుడు దోమతెరను వాడుదు. దోమలను చంపుటకు 'గమెక్సెన్' క్రిమి కీటక సంహారిణిని మీ గృహములయందు చల్లియుంచుడు.




## ఈ అపాయకర చిహ్నములు గమనింపుడు:

మొదట చలిచే వణికింపును, జ్వరము తగిలి చెమటలు పోయును. దేహమంతట నొప్పులు, తీపులు పుట్టును. ఈ సూచనలు అశ్రద్ధ చేయక తక్షణమే వైద్య సలహా తీసుకొనుము. అప్పుడు నీవు మలేరియా పోకయున్న 'పాలుడ్రిన్' సేవించిన కొద్ది రోజులలో నయమగు నవియు. యికముందు రాకుండుటకు, అది ఎట్లు తోడ్పడి గలదో కూడ వైద్యుడు నీకు తెలియపరచును. వ్యాప్తమైన 'పాలుడ్రిన్' వుల్లిపొర కాగితములలో ఆరోగ్య విధానముగా సీలుచేయబడినదే కొనుము. మాత్ర ఒకటి ఒకటా మాత్రమే.

# 'పాలుడ్రిన్'

## మలేరియాను తరిమివేయును





సేవించు విధానము

చికిత్సకొరకు: పదివయస్సుగలవారు, 12 యేండ్లకు మించినవారు ఒక మాత్ర వాడవలెను. 6 నుండి 12 సంవత్సరములలోగల పిల్లలకు అర్థ మాత్ర. 6 సంవత్సరముల వయస్సు మించని పిల్లలకు పావుమాత్ర చొప్పున ప్రతి దినము జ్వరము తగ్గువరకు యివ్వవలెను.

రక్షణార్థం: మొత్తదు పై కనుపరిచినట్లే కాని వారమునకొకసారి నిర్ణీతమైన దినమునందే సేవించుచుండవలెను.

'పాలుడ్రిన్'ను భోజనానంతరం సేవించి జలమునైననూ పాలనైనను ధారాళముగా త్రాగవలెననునది జ్ఞాపకముంచుకొనవలెను.

ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) లిమిటెడ్

ICP 33

# కలదులే నీపాల కామేశ్వరమ్మ

దుకు ఆ ఏడుపు హృదయ విదారకం. ఐనా కామేశ్వరమ్మ చలించలేదు, రానంటే రానన్నది.

కామేశ్వరమ్మ కొడుకుతో నివసించడానికి ఎందుకు నిరాకరిస్తుందో అనూహ్యం. కథారచయిత పరేంగితావగాహిగావుండి తీరాలన్నారువిజ్ఞులు. ఐతే ఇతరుల్ని అర్థం చేసుకోడంలో నా నేర్పు ఏడ్చినట్టేవుంది. ఇందుకు సరైన ఉదాహరణం అదినుంచీ కామేశ్వరమ్మ విషయం నాకు చిదంబర రహస్యంగానే వుండిపోవడం. ఆఖరుకు మా వదిన చెప్పకపోయివుంటే నేనామెను గురించి ఏ నిర్ణయానికీ రాకనే పోయివుందును. నా బుద్ధిహీనతకు చింతిస్తూ, ఇకనైనా నా స్వంతఅభిప్రాయాలతో అసలు కథలు తారుమారుచేయకుండా వదిన నాతో చెప్పిన విషయాన్ని ఉన్నదున్నట్టు వ్రాసేస్తున్నాను. కామేశ్వరమ్మకు ముగ్గురు కుమారులట. ఆమెకు పాతికేళ్లున్నప్పుడే భర్త చనిపోయాడు. అతడు చనిపోయే నాటికి ఏభై ఎకరాల పొలమూ, ఐదు వేల రూపాయల రొఖ్ఖమూ సంపాదించాడు. ఆ డబ్బుతో ఆమె ముగ్గురు కుమారుల్ని బి. ఎ. వరకూ చదివించింది. పెద్దకొడుకు పట్టా చేతబట్టుకొని ఏదో ఉద్యోగంలో ప్రవేశించాడు. అతడు ఉద్యోగం చేసింది ఒకటంటే ఒక నెల. మొదటి నెల జీతం తెచ్చి తల్లిచేతి కిచ్చిన మరునాడే అతడు హఠాత్తుగా హృద్రోగంచేత మరణించాడు. రెండవ కుమారునికీ ఇదేగతి తటస్థించింది. అతడు మొదటి నెలసంపాదన తెచ్చి తల్లి చేతికిచ్చిన వారం రోజుల్లో ఒక కారు ప్రమాదంలో కాళ్లుచేతులు విరిగి హాస్పటల్లో మరణించాడు. ఇద్దరు కొడుకులూ ఇలా ఐపోవడంతో కామేశ్వరమ్మకు మతి చలించిపోయింది. తరువాత కొన్ని నెలలకు కోలుకుని మామూలుమనిషి కాగలిగినా, ఆమెకు తన మూడవకొడుకువిషయమై దిగులు మరింత హెచ్చింది: ఈ పరిస్థితిలో ఎవడో ఒక జ్యోతిష్కుడు ఆమె తన కొడుకుల సంపాదన అనుభవించడానికి ఇచ్చిపెట్టుకోలేదనీ, అలా అనుభవించిన తక్షణం కొడుకులు మృత్యువువాత పడటం జరుగుతుందనీ ఘంటాపథంగా చెప్పేశాడు. అందువల్ల మూడవకుమారుడు ఎంత పట్టుబట్టినా కామేశ్వరమ్మ అతని దగ్గర వుండలేకపోయింది. తినెక్కడున్నా, తన కొడుకు క్షేమంగా బ్రతకాలని ఆ కన్న తల్లి ఆశయం. ఆ ఆశయసిద్ధికోసమే ఆమె కొడుకుతో వెళ్ళలేదు. అతడు నెలనెలా ఏభై రూపాయలు పంపిస్తున్నా అందులో నుంచి ఆమె చిల్లిగవ్వైనా ముట్టదు. ఆ డబ్బును పేద విద్యార్థులకో, అనాథసంరక్షణాలయాలకో ఆమె దానం చేస్తుంది, తన కుమారుని శ్రేయస్సు కోరుతూ.

ఐతే పుత్రునికి దూరమైన కామేశ్వరమ్మలో వున్న పుత్రప్రేమ ఏమౌతుంది? అది దగ్గరున్న ఇతరులపైకి ప్రసరింపక తప్పదు. మాతృత్వమే కరుడుగట్టిన కామేశ్వరమ్మకు, కుమార్తె లేని లోటు మా వదిన వల్ల తీరిపోయింది.

ఆ ఇద్దరు కొడుకుల మరణాల్ని మనం కాకతాళీయంగా భావించవచ్చు. జ్యోతిష్కుని మాటలు బూటకమని కొట్టివేయనలావచ్చు. ఐతే కామేశ్వరమ్మ నమ్మకాన్ని మాత్రం కించిత్తైనా మార్చలేం. ఈ నమ్మకంవల్లనే మా వదినకు తల్లిగా, అన్నయ్యకు అత్తగా కామేశ్వరమ్మ అవతరించగల్గింది. ఇదేదో పూర్వజన్మ సంబంధం. త్రెంపినా తెగని అనుబంధం!

మదరాసులో ఉద్యోగం దొరికి, నేనక్కడనుంచీ వచ్చేసే సమయంలో వదిన మా అమ్మగారి నొక్కసారి వీలుజేసుకొని రమ్మని మరీ మరీ కోరింది. "ఇంతమాత్రం నేనామెకు కుమార్తెనై వుంటే సంవత్సరాని కొక్కసారైనా వచ్చి పోదా? ఈ వూళ్ళో నా అన్నవాళ్లు లేక ఎంతకాలమని వుండను" అని ఆక్రందించింది.

"నీకేంవదినా! నీపూర్వజన్మసుకృతంవల్ల మా అన్నయ్యకు మంచి ఉద్యోగం దొరికింది. అంతేగాక, సిరి తనంతగా తానే వలచివచ్చినట్టు ఎప్పుడో చనిపోయిన నీ తల్లి మళ్ళీ నిన్ను వెదుక్కుంటూవచ్చింది. నీ కెందుకు చింత? కలదులే నీపాల కామేశ్వరమ్మ!" అని నేను ఒకసారి వదినకు కామేశ్వరమ్మకు నమస్కరించి జట్కాలో ఎక్కి కూర్చున్నాను. ★




1 తులము టిన్నులలో అన్నిచోట్ల దొరుకును.
శ్రీ అంబాళ్ అండు కంపెనీ,
తపాలుపెట్టె నెం. 8. మదరాసు.


కాశ్మీర్
అన్నిదగ్గులకు అమోఘమైనది
గిరిజా & కో., రాజమండ్రి